# టెలికం రంగంలో వస్తున్న మార్పులు - బిఎస్ఎన్ఎల్ పై ప్రభావం

**- ఎం. తారానాథ్, సర్కిల్ ఉపాధ్యక్షులు**
**బిఎస్ఎన్ఎల్ఇయు, ఆంధ్రప్రదేశ్ సర్కిల్**

మొబైల్ రంగం పై భారతదేశంలో వినియోగదారులు చూపిస్తున్న మోజుతో లాండ్‌లైన్లు రోజురోజుకూ తగ్గిపోతున్న నేపథ్యంలో అసలు మొబైల్ పుట్టు పూర్వోత్తరాలను, భారతదేశంలో టెలికం రంగంలో వచ్చిన ప్రధానమైన పరిణామాలను పరిశీలిద్దాం.

**అంతర్జాతీయం**

1947లో అమెరికాలోని బెల్ లాబొరేటరీ పోలీసుశాఖ కోసం సెల్యులర్ కమ్యూనికేషన్లను రూపొందించారు.

1968లో అమెరికాలోని ఎటి & టి మరియు బెల్ లాబొరేటరీ కలిసి సెల్యులర్ కమ్యూనికేషన్ల వ్యవస్థను మరింతగా అభివృద్ధి చేశాయి.

1973 ఏప్రిల్‌లో మోటారోలా జనరల్ మేనేజర్ డా॥ మార్టిన్ కూపర్ మొదటి పోర్టబుల్ సెల్‌ఫోను ఉపయోగించారు.

1979లో మొదటి వాణిజ్య సెల్‌ఫోన్ సిస్టమ్‌ను టోక్యోలో ప్రవేశపెట్టారు.

1982లో అమెరికాలో వాణిజ్యపరంగా మొబైల్‌ను ఎఫ్‌సిసి అథారిటీ ద్వారా ప్రవేశపెట్టారు.

1987 కల్లా 10 లక్షల మొబైల్ కనెక్షన్లు దాటాయి.

1991లో గ్లోబల్ సర్వీస్ ఫర్ మొబైల్ (జిఎస్ఎమ్) ఆధారిత మొబైల్‌లను ఫిన్‌లాండ్‌లో ప్రవేశపెట్టారు.

**భారతదేశంలో**

1992లో టెలికం రంగంలో ప్రైవేటు కంపెనీలను అనుమతించారు.

1994లో మెట్రోపాలిటన్ ప్రాంతాలలో మొబైల్ కనెక్షన్లు ఇవ్వడానికి లైసెన్సులు ఇచ్చారు. ఒక్కో నగరానికి రెండు లైసెన్సులు 10 సంవత్సరాల కాలానికి ఇచ్చారు.

13 మే 1994లో జాతీయ టెలికం విధానాన్ని ప్రకటించారు.

1995 ఆగస్టులో కలకత్తాలో మొదటి మొబైల్ కనెక్షన్ ఇచ్చారు.

20 మే 1997న టెలికం కంపెనీలను పర్యవేక్షించడానికి టెలికం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియాను ఏర్పాటుచేశారు.

1998లో టెలికం రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు 1,77,564 కోట్లు వున్నాయి.

26 మార్చి 1999న నూతన టెలికం విధానాన్ని ప్రకటించారు.

13 ఆగస్టు 2000న ఎస్‌టిడి రంగంలో ప్రైవేటు టెలికం కంపెనీలు ప్రవేశించాయి.

ఏప్రిల్ 2002లో ఐఎస్‌డి రంగంలో ప్రైవేటు టెలికం కంపెనీలు ప్రవేశించాయి.

26 మార్చి 2004న యూనివర్సల్ సర్వీస్ ఆబ్లిగేషన్ ఫండు ఏర్పాటుచేశారు.

1 అక్టోబర్ 2004న బ్రాడ్‌బ్యాండ్ విధానాన్ని ప్రకటించారు.

29 జనవరి 2004న టెలికం డిస్ప్యూట్స్ సెటిల్‌మెంట్ & అప్పిలేట్ అథారిటీని ఏర్పాటుచేశారు.

నవంబర్ 2005లో దేశంలో టెలికం రంగంలో 23 వాణిజ్య సర్కిళ్ళు ఏర్పాటుచేసి యూనిఫైడ్ లైసెన్సులు ఇచ్చారు.

1 అక్టోబర్ 2008లో యాక్సెస్ డెఫిసిట్ ఛార్జీలు రద్దు చేశారు.

ఎయిర్‌టెల్, వొడాఫోన్, టాటా, ఐడియా, దేశమంతా లైసెన్సు పొంది వున్నాయి. రిలయన్స్ అస్సాం, నార్త్ ఈస్ట్ సర్కిళ్ళు తప్ప మిగతా దేశమంతా వుంది. బిఎస్ఎన్ఎల్ ఢిల్లీ, ముంబయ్ తప్ప మిగతా దేశమంతా వుంది.

1995లో భారత్ 2.94 కోట్ల కనెక్షన్లతో ప్రపంచంలో 14వ స్థానంలో వుంది.

2001లో భారత్ 3.47 కోట్ల కనెక్షన్లతో ప్రపంచంలో 7వ స్థానంలో ఉంది.

సెప్టెంబర్ 2010 నాటికి భారత్ 71 కోట్ల కనెక్షన్లతో ప్రపంచంలో 2వ స్థానంలో ఉంది.

సెప్టెంబర్ 2010 నాటికి గ్రామీణ ప్రాంతాలలో 22 కోట్ల కనెక్షన్లు, పట్టణ ప్రాంతాలలో 49 కోట్ల కనెక్షన్లు భారత్‌లో వున్నాయి.

ఇందులో మొబైల్ కనెక్షన్లు 67.06 కోట్లు కాగా, లాండ్‌లైన్లు 3.57 కోట్లు వున్నాయి. 100 మందికి వుండే టెలిఫోన్ల సంఖ్య (టెలిడెన్సిటి) 59.63గా వుంది.

బ్రాడ్‌బ్యాండ్ కనెక్షన్లు దేశవ్యాప్తంగా దాదాపు 1 కోటి వుండగా ఇందులో దాదాపు 60 లక్షల కనెక్షన్లు బిఎస్ఎన్ఎల్‌వే.

సెప్టెంబరు 2010 నాటికి ఎయిర్‌టెల్‌కు మార్కెట్ వాటా 21.06%, రిలయన్స్ 17.20%, వోడాఫోను 16.97%, టాటా 11.47%, బిఎస్ఎన్ఎల్ 11.34% మార్కెట్ వాటా కలిగి వున్నాయి.

లాండ్ లైన్లలో బిఎస్ఎన్ఎల్ 73.96%, ఎంటిఎన్ఎల్ 9.71%, ఎయిర్‌టెల్ 8.94%, టాటా 3.42%, రిలయన్స్ 3.36% వాటాలు కలిగి వున్నాయి.

2002-03 నాటికి స్థూల జాతీయాదాయంలో 3.5% వాటాను కలిగి వున్న కమ్యూనికేషన్ల రంగం 22% వృద్ధిరేటును సాధించింది.

2004-05 నాటికి వివిధ కంపెనీల పెట్టుబడి టెలికం రంగంలో 2 లక్షల 660 కోట్లు వుండగా 2010 నాటికి ఇది 5 లక్షల కోట్లకు చేరింది.

గ్రామీణ ప్రాంతాలలో మొబైల్ రంగంలో ఎయిర్‌టెల్ 25.10%, వొడాఫోన్ 19.28%, ఐడియా 15.62%, బిఎస్ఎన్ఎల్ 13.23% కలిగి వున్నాయి.

బ్రాడ్‌బ్యాండ్ కనెక్షన్లలో దేశంలో మహారాష్ట్ర, ఢిల్లీ, తమిళనాడు, కర్ణాటక, కేరళ, ఆంధ్రప్రదేశ్ వరుసగా ఎక్కువ కనెక్షన్లు కలిగి వున్నాయి.

టెలికం రంగంలో వివిధ కంపెనీలకు వచ్చే ఆదాయాలలో కాల్స్ ద్వారా 59%, రెంట్ ద్వారా 17.7%, రోమింగ్ ఛార్జీల ద్వారా 7.7%, ఎస్ఎంఎస్‌ల ద్వారా 6.2%, ఇతర మార్గాల ద్వారా 9.4% వస్తున్నాయి.

సగటున ఒక్కో యూనిట్‌కు వచ్చే ఆదాయం మార్చి 2010 నాటికి 144 రూపాయలకు పడిపోయింది.

ప్రైవేటు టెలికం కంపెనీలకు పోస్ట్ పెయిడ్ ద్వారా ఎఆర్‌యు రూ. 543, ప్రీపెయిడ్ ద్వారా ఎఆర్‌యు రూ. 113, సగటున ఎఆర్‌యు రూ. 134 వస్తోంది. (ఎఆర్‌యు = యావరేజ్ రెవెన్యూ పర్ యూనిట్)

బిఎస్ఎన్ఎల్‌కు పోస్ట్ పెయిడ్ ద్వారా ఎఆర్‌యు రూ. 346, ప్రీ పెయిడ్ ద్వారా ఎఆర్‌యు రూ. 110, సగటున ఎఆర్‌యు రూ. 116 వస్తోంది.

1998లో టెలిఫోన్ సాంద్రత 1.9% వుండగా ప్రస్తుతం (సెప్టెంబర్ 2010 నాటికి) టెలి సాంద్రత 59.63% వుంది.

దేశవ్యాప్తంగా పట్టణ ప్రాంతాలలో అస్సాం, గుజరాత్, మధ్యప్రదేశ్ మినహా అంతటా 100% పైగా టెలిసాంద్రత వుండగా (మొబైల్ రంగంలో) గ్రామీణ ప్రాంతాలలో 24.33% వుంది.

మార్చి 2009 నాటి యావరేజ్ రెవెన్యూ యూనిట్‌కి రూ. 205 వుండగా అది ప్రస్తుతం రూ. 131కి పడిపోయింది.

**బిఎస్ఎన్ఎల్‌కు ఏర్పాటు చేసే సమయంలో వున్న ఆస్తులు, ఆదాయాలు, నెట్‌వర్క్‌ల వివరాలు తెలుసుకుందాం**

| | | |
|---|---|---|
| ఈక్విటీ | - | 5000 కోట్లు |
| నాన్ క్యుములేటివ్ ప్రిఫరబుల్ షేర్లు | - | 7500 కోట్లు |
| ప్రభుత్వ ఋణం | - | 7500 కోట్లు (తిరిగి చెల్లించారు) |
| ఎంటిఎన్ఎల్ ద్వారా ఋణం | - | 3056 కోట్లు (తిరిగి చెల్లించారు) |
| కాపిటల్ రిజర్వు | - | 63,388.25 కోట్లు |
| కోయాగ్జియల్ కేబుల్ | - | 6024 రూట్ కి.మీ. |
| మైక్రోవేవ్ కేబుల్ | - | 50430 " |
| యుహెచ్ఎఫ్ కేబుల్ | - | 45130 " |
| ఓఎఫ్‌సి కేబుల్ | - | 560086 " |
| రిజర్వు మరియు సర్‌ప్లస్ | - | 73,975.66 కోట్లు |
| క్యాపిటల్ | - | 12,500 కోట్లు |

దేశంలోని 618 జిల్లాలకు, 24,769 పట్టణాలకు, 3,62,117 గ్రామాలకు బిఎస్ఎన్ఎల్ నెట్‌వర్క్ కలిగి వుంది.

దేశంలోని ఆరు లక్షల పై చిలుకు గ్రామాలలో 5,20,000 గ్రామాలకు పిసిఓల ద్వారా టెలిఫోన్ సౌకర్యం కల్పిస్తోంది.

62,373 కి.మీ. నేషనల్ హైవేలో 56,705 కిలోమీటర్లకు నెట్ వర్క్ బిఎస్ఎన్ఎల్‌కు వుంది.

1,30,007 కి.మీ. స్టేట్ హైవేలో 85,772 కిలోమీటర్లకు నెట్‌వర్క్ బిఎస్ఎన్ఎల్‌కు వుంది.

53,522 కి.మీ. రైల్వే రూట్‌లో 43,950 కిలోమీటర్లకు నెట్‌వర్క్ బిఎస్ఎన్ఎల్‌కు వుంది.

**ఏర్పడిన నాటి నుండి బిఎస్ఎన్ఎల్ ఆదాయ వ్యయాలు కోట్లలో**

| | ఆదాయం | వ్యయం | లాభం | ఉద్యోగుల వ్యయం |
|---|---|---|---|---|
| 1-10-2000 - 31-3-2001 | 11,699 | 10,699 | 747 | - |
| 2001-02 | 24,681 | 20,461 | 6,312 | - |
| 2002-03 | 25,892 | 25,078 | 1,444 | - |
| 2003-04 | 33,918 | 27,163 | 5,976 | - |
| 2004-05 | 36,090 | 29,401 | 10,183 | 8,393.02 |
| 2005-06 | 40,176 | 31,908 | 8,940 | 7,420.63 |
| 2006-07 | 39,715 | 31,466 | 7,806 | 7,308.97 |
| 2008-09 | 35,812 | 34,354 | 574 | 11,363.23 |
| 2009-10 | 32,045 | 34,078 | - 1,822 | 13,455.00 |

1991లో ప్రతి వంద టెలిఫోన్ కనెక్షన్లలో ఉద్యోగుల సంఖ్య 15.58 వుండగా 1994కి ఈ నిష్పత్తి 4.24కి పడిపోయింది. 2010 నాటికి ఇది మరీ డెసిమల్స్‌లోకి పడిపోయింది.

అలాగే 2001-02 నాటికి ఉద్యోగుల జీతాల వాటా ఆదాయంలో 15.84% వుండగా 2010 నాటికి ఈ ఉద్యోగుల జీతాల వాటా 28%గా వుంది.

గ్రామీణ ప్రాంతాలలో సర్వీసుల నిర్వహణకుగానూ 2001-02లో బిఎస్ఎన్ఎల్‌కు 7,946 కోట్లు ఖర్చు కాగా, అప్పటి కంపెనీ పెట్టుబడిలో అది 40%గా వుంది. 2009 నాటికి గ్రామీణ ప్రాంతాల సర్వీసుల నిర్వహణ ఖర్చు దాదాపు 14,000 కోట్లకు చేరింది.

31.3.2001 నాటికి బిఎస్ఎన్ఎల్‌కు 2.81 కోట్ల కనెక్షన్లు వుండగా సెప్టెంబర్ 2010 నాటికి కనెక్షన్ల సంఖ్య 9.2 కోట్లకు చేరింది.

2014 నాటికి 16 కోట్ల మంది వినియోగదారుల్ని కలిగి వుండాలన్నది లక్ష్యం.

మార్చి 2011 నాటికి దేశంలోని 760 పట్టణాలలో 3జి సౌకర్యం కల్పించాలని లక్ష్యం.

**ప్రైవేటు టెలికం కంపెనీల ఆదాయ వ్యయాలు ఇప్పుడు చూద్దాం**

| | 2004-05 | 2005-06 | 2006-07 | 2007-08 | 2008-09 |
|---|---|---|---|---|---|
| **టాటా టెలి** | | | | | |
| లాభం | 632.54 | 754.35 | 744.54 | 461.18 | 462.44 |
| ఆదాయం | 3,815.46 | 3,905.57 | 4,147.66 | 3,456.50 | 4,223.10 |
| వ్యయం | 2,509.23 | 2,830.00 | 3,088.10 | 3,637.75 | 2,898.15 |
| ఉద్యోగుల ఖర్చు | 141.28 | 209.06 | 243.69 | 242.43 | 340.07 |
| **ఐడియా** | | | | | |
| లాభం | - | 125.60 | 502.06 | 1,044.36 | |
| ఆదాయం | 1,635.09 | 2,012.26 | 4,392.84 | 6,904.16 | |
| వ్యయం | 1,031.09 | 1,236.59 | 2,751.23 | 4,228.67 | |
| ఉద్యోగుల ఖర్చు | 103.36 | 115.08 | 251.43 | 332.88 | |
| **ఎయిర్‌టెల్** | | | | | |
| లాభం | 1,564.28 | 2,285.80 | 4,601.37 | 6,972.54 | 8,161.54 |
| ఆదాయం | 6,446.06 | 11,272.22 | 17,987.30 | 25,874.20 | 32,791.86 |
| వ్యయం | 5,156.34 | 7,206.71 | 10,621.14 | 15,167.75 | 20,837.94 |
| ఉద్యోగుల ఖర్చు | 475.86 | 734.20 | 1,076.95 | 1,297.88 | 1,397.54 |

| రిలయన్స్ | | 2007-08 | 2008-09 | 2009-10 |
|---|---|---|---|---|
| లాభం | | 2,408.85 | 2,56.45 | 2,352.93 |
| ఆదాయం | | 12,756.36 | 14,792.05 | 15,086.66 |
| వ్యయం | | 7,243.29 | 8,618.76 | 9,856.73 |
| ఉద్యోగుల ఖర్చు | | 684.40 | 858.65 | 754.56 |

| ఎంటిఎన్ఎల్ | 2006-07 | 2007-08 | 2008-09 | 2009-10 |
|---|---|---|---|---|
| లాభం | 1,215.67 | -671.36 | -792.68 | -631.65 |
| ఆదాయం | 5,838.34 | 5,949.34 | 5,421.43 | 5,127.90 |
| వ్యయం | 4,171.57 | 4,675.87 | 4,017.27 | 3,799.37 |
| ఉద్యోగుల ఖర్చు | 1,932.20 | 1,941.13 | 1,750.99 | 1,580.95 |

ప్రస్తుతం నెంబర్ వన్ టెలికం కంపెనీగా వెలుగొందుతున్న ఎయిర్‌టెల్ 7.7.1995లో మార్కెట్‌లోకి వచ్చింది. లాండ్ లైన్లు ఇవ్వడానికి 4.6.1998లో లైసెన్సు పొందింది. కంపెనీగా 18.2.2002న రిజిష్టరు అయింది. ఆలిండియా లైసెన్సు 30.3.2005న పొందింది.

## బిఎస్ఎన్ఎల్ పైన ప్రభావం

పై గణాంకాలను పరిశీలించిన తర్వాత ఈ క్రింది అభిప్రాయాలకు మనం రావొచ్చు.

విపరీతమైన పోటీ టెలికం రంగంలో ఏర్పడిన దృష్ట్యా ప్రతి నెలా దాదాపు ఒకటిన్నర కోటి దాకా వినియోగదారుల సంఖ్య పెరుగుతున్నా అదే దామాషాలో టెలికం కంపెనీల ఆదాయాలు పెరగటం లేదు. పైగా ఒక్కో యూనిట్‌కు సగటున వచ్చే ఆదాయాలు 69% పైగా పడిపోవటం వల్ల ఆదాయాలు తగ్గుతున్నాయి. 2009-10 బిఎస్ఎన్ఎల్ ఆడిట్ రిపోర్టు పరిశీలిస్తే ఉద్యోగుల జీతభత్యాల ఖర్చు 28%గా వుంది. అదే ఎయిర్‌టెల్‌లో ఉద్యోగుల ఖర్చు 4%గా వుంది. కానీ ఇక్కడ పరిశీలించాల్సిన మరో అంశం ఏమిటంటే అడ్మినిస్ట్రేటివ్ మరియు వర్కు ఖర్చులు బిఎస్ఎన్ఎల్‌లో 27% వుంటే ప్రైవేటు కంపెనీలలో అడ్మినిస్ట్రేటివ్ ఖర్చులు కేవలం 5% లోపే వున్నాయి.

1.1.2007 నుండి 31.3.2010 వరకు ఉద్యోగుల జీతాల పెరుగుదల కోసం 3,931.93 కోట్లు ఖర్చయింది. ఇందులో 2008-09 ఆడిట్ రిపోర్టులో 1,032.06 కోట్లు ఖర్చు చూపించారు. 2009-10 ఖర్చుగా 2,899.87 కోట్లు చూపించారు. ఇదివరకే పేర్కొన్నట్లుగా గ్రామీణ ప్రాంతాలలో సర్వీసులు అందిస్తున్నందుకుగానూ బిఎస్ఎన్ఎల్‌కు వస్తున్న ఖర్చు సంవత్సరానికి 13,800 కోట్లు. ఈ మొత్తాన్ని తిరిగి చెల్లించాలని ప్రభుత్వాన్ని మేనేజ్‌మెంట్ డిమాండ్ చేయగా ప్రభుత్వం తిరస్కరించింది. 3 సంవత్సరాలకు దాదాపు 4000 కోట్లు జీతాల కోసం ఖర్చు కాగా కేవలం ఒక్క గ్రామీణ ప్రాంత సర్వీసుల నష్టాలే దీనికి మూడు రెట్లు ఉండటం మనం గమనించాలి.

ఇదే కాకుండా 2007 సంవత్సరం వరకు ప్రభుత్వం బిఎస్ఎన్ఎల్ లైసెన్సు ఫీజును రీయంబర్స్‌మెంటు చేసింది. ఆ తర్వాత విదేశీ, స్వదేశీ బడా పెట్టుబడిదారుల ఒత్తిడికి లొంగి రద్దు చేసింది. ఈ లైసెన్సు ఫీజు ద్వారా ప్రతి ఏటా బిఎస్ఎన్ఎల్ 2,400 కోట్లు ఖర్చవుతోంది. 1999 నూతన టెలికం పాలసీలో ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు లైసెన్సు ఫీజు చెల్లింపును బిఎస్ఎన్ఎల్/ఎంటిఎన్ఎల్‌కు మినహాయించాల్సి వుంది. ఈ హామీని కూడా ప్రభుత్వం తుంగలో తొక్కింది. కార్పొరేటీకరణ సమయంలో ప్రభుత్వం గ్రామీణ ప్రాంత సర్వీసుల నిర్వహణ ఖర్చును భరించే నిమిత్తం యాక్సెస్ డెఫిసిట్ ఛార్జీలను ఇస్తానని హామీ ఇచ్చింది. 1.10.2008 నుండి ఈ ఛార్జీలను కూడా రద్దు చేసింది. దీనివల్ల బిఎస్ఎన్ఎల్‌కు ఏటా 6000 కోట్లు నష్టం వస్తోంది.

ఒక సంస్థకు వచ్చిన లాభాలలో 5% యూనివర్సల్ సర్వీసు ఆబ్లిగేషన్ ఫండ్‌గా చెల్లించాలని, ఈ మొత్తాన్ని గ్రామీణ ప్రాంత లాండ్ సర్వీసుల కోసం ఇస్తామని ప్రభుత్వం పేర్కొంది. కాగా ప్రైవేటు టెలికం కంపెనీల ఒత్తిడికి లొంగి గ్రామీణ ప్రాంతాలలోని మొబైల్ సర్వీసుల కోసం కూడా ప్రైవేటు కంపెనీలకు ఈ మొత్తాన్ని పంచుతున్నారు.

మరో ప్రధానమైన ప్రభావం పరికరాల కొనుగోలు పై అడ్డంకులు సృష్టించడం వల్ల కలుగుతోంది. 2002లో బిఎస్ఎన్ఎల్ మొబైల్ రంగంలో ప్రవేశించిన నాటికి ప్రైవేటు కంపెనీలు ఇన్‌కమింగ్ కాల్స్‌కు కూడా 8 నుండి 12 రూపాయలు వసూలు చేస్తున్నాయి. బిఎస్ఎన్ఎల్ ప్రవేశం తర్వాత కాల్ రేట్లు గత 5 సంవత్సరాలలోనే 69% మేర తగ్గాయి. ఎయిర్‌టెల్ తన ఆడిట్ రిపోర్టులో బిఎస్ఎన్ఎల్‌నే తన ప్రధానమైన పోటీదారుగా పేర్కొనటం గమనార్హం. 2005-06 దాకా రెండోస్థానంలో వున్న బిఎస్ఎన్ఎల్‌కు పరికరాల కొనుగోలులో అడ్డంకులు సృష్టించడం ద్వారా ప్రభుత్వం ఎంతగా గుత్త పెట్టుబడిదారులకు లొంగిందో అర్థమవుతుంది.

2009-10 సంవత్సరపు బిఎస్ఎన్ఎల్ ఆడిట్ రిపోర్టు ప్రకారం దేశవ్యాప్తంగా అనేకచోట్ల నామమాత్రపు ఖరీదుతో అంటే రూ. 1తో భూముల రిజిస్ట్రేషన్ జరిగిందనీ, వీటి విలువ లెక్క కట్టలేదనీ ఆడిట్ రిపోర్టులో పేర్కొన్నారు. శ్యాం పెట్రోడా కమిటీ నివేదిక ప్రకారం 7 ప్రధానమైన నగరాలలోనే బిఎస్ఎన్ఎల్‌కు 2.5 లక్షల చదరపు మీటర్ల భూమి వుంది. బిఎస్ఎన్ఎల్‌కు ఉన్న భూముల రిజిస్ట్రేషన్ విలువ (మార్కెట్ విలువ కాదు) మాత్రమే దాదాపు 5 లక్షల కోట్ల రూపాయలు. అంటే మార్కెట్ విలువ ఎంత వుంటుందో ఊహించుకోవచ్చు. విఎస్ఎన్ఎల్‌లో ప్రభుత్వానికి 52.97% వాటా వుండగా, వ్యూహాత్మక భాగస్వామిగా టాటాలకు 1.4.2002న 25% వాటా ఇచ్చి చేర్చుకున్నారు. ఇప్పుడు విఎస్ఎన్ఎల్ వుందా?

బిఎస్ఎన్ఎల్‌లో కూడా వాటాల అమ్మకం కాకుండా 30% మేర వ్యూహాత్మక భాగస్వామిని చేర్చుకోమని శ్యాంపెట్రోడా కమిటీ తన నివేదికలో పేర్కొంది. అంటే శ్యాంపెట్రోడా ఎవరి ఏజెంటో అర్థమవుతోందా? దేశంలోని 247 కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలలో నష్టాలలో నడిచే ప్రభుత్వరంగ సంస్థలు దాదాపు 80కి పైగా వుండగా, నిజాయితీపరుడైన ప్రధానమంత్రిగారికి బిఎస్ఎన్ఎల్ పైననే ప్రేమ ఎందుకు వచ్చింది? అమెరికా అధ్యక్షుని పర్యటనకు, విదేశీ పెట్టుబడిదారులకు దీంతో సంబంధం వుందేమో కూడా మనకు అర్థం కావాలి.

## ఉద్యోగుల పాత్ర

అన్నీ ప్రభుత్వం, మేనేజ్‌మెంటు చేస్తున్న తప్పులేనా? ఉద్యోగుల పాత్ర ఏమాత్రం లేదా? అనే విషయం కూడా మనం ఆలోచించాలి.

బిఎస్ఎన్ఎల్‌లో పెన్షను కంట్రిబ్యూషన్ వాటాగా 2009-10లో 2023 కోట్లు 2008-09లో 1288 కోట్లు చెల్లించారు. గ్రాట్యుటీ ఫండ్‌ని ఎల్ఐసి, ఎస్‌బిఐ లైఫ్, హెచ్‌డిఎఫ్‌సి, రిలయన్స్ సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి.

లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ ఫండ్‌ని ఎల్ఐసికి 5,317.67 కోట్లు చెల్లించి నిర్వహిస్తున్నారు. దీనిపై 8% డిస్కౌంట్ వడ్డీరేటు చెల్లిస్తారు. విత్‌డ్రాయల్ రేటు 1% నుండి 3% వరకు వుంటుందని అంచనా.

సంస్థకు ఎలాంటి ప్రమాదం వచ్చినా ఉద్యోగుల చెల్లింపులు ఆగకూడదనే విషయంలో పై చర్యలను కొంత మేర సమర్థించ వచ్చు. కాని కొన్ని గుర్తింపు లేని యూనియన్‌లు ఈ విషయంలో కూడా బిఎస్ఎన్ఎల్ఇయు పై నీచమైన ఆరోపణలు చేస్తున్నాయి. ఇలా ఆచరణాత్మక దృక్పథం ఉద్యోగులకు నేర్పడంలో కొన్ని యూనియన్లు విఫలమవుతున్నాయి.

లక్షల కోట్లు పెట్టుబడులు పెట్టి, విదేశీ బడా పెట్టుబడిదారుల వాటాలు కలిగిన సంపన్నులను బిఎస్ఎన్ఎల్ ఎదుర్కొంటోందన్న అంశాన్ని ఉద్యోగులు గుర్తెరగాలి. బిఎస్ఎన్ఎల్‌నే ప్రధానమైన పోటీదారుగా ప్రైవేటు టెలికం కంపెనీలు పేర్కొంటున్న అంశాన్ని గుర్తించి, బిఎస్ఎన్ఎల్ సంస్థ మనుగడ కోసం మరింతగా శ్రమించాలి. అందుకోసం పోటీపడే బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్‌ను మరింత బలోపేతం చేయాలి.

*30 అక్టోబర్ 2010, విశాఖపట్నం*